# Top cop gives trainees pep talk on police ops

DC CORRESPONDENT
HYDERABAD, FEB. 19



Rachakonda police commissioner Tarun Joshi addressing trainee constables in Hyderabad.

Rachakonda police commissioner Tarun Joshi on Monday told constable trainees that nine months of training at the Amberpet police headquarters was a new step in their lives. He told them that the training would help them in policing operations.

Addressing the constables at an event, he said they would be divided into batches and sent to different training centres.

"There's a good chance that you will work alongside the people whom you meet at the training centres, which builds camaraderie," Joshi said.

"The main goal of training is to teach candidates discipline and self-command, which will pave the way for efficient policing. All the concepts taught during training must be learnt with discipline and dedication," Joshi said.

DCP Administration Indira, additional DCP Shyam Sunder, ACP Narender Goud, ACP Immanuel, CAO Pushparaj participated in the event.

# పోలీసు శిక్షణ జీవితంలో గొప్ప అవకాశం

**శిక్షణకు వెళ్లబోయే నూతన కానిస్టేబుళ్లు**

**క్రమశిక్షణను అలవరచుకోవాలి**

**సెలెక్టెడ్ అభ్యర్థులకు రాచకొండ రాచకొండ సీపీ**

**తరుణ్ జోషి దిశా నిర్దేశం**



**హైదరాబాద్, క్విక్ టుడే :**

పోలీసు శిక్షణ యొక్క అసలు ఉద్దేశం ఎంపికయిన అభ్యర్థులకు క్రమశిక్షణ నేర్పి పోలీసు శాఖలో చేరిన తర్వాత సమర్థవంతంగా పని చేసేలా తీర్చిదిద్దడమేనని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ పేర్కొన్నారు. సోమవారం అంబర్ పేట హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికై త్వరలో శిక్షణకు వెళ్లనున్న సెలెక్టెడ్ కానిస్టేబుల్ అభ్యర్థులకు కమిషనర్ దిశా నిర్దేశం చేశారు. వారిని ఉద్దేశించి సీపీ మాట్లాడుతూ.. పోలీసు కానిస్టేబుల్ శిక్షణకు వెళ్ళడం అనేది జీవితంలో ఒక చక్కటి నూతన దశ అన్నారు. శిక్షణలో భాగంగా వివిధ ప్రాంతాల శిక్షణా కేంద్రాలకు వెళ్ళే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ శిక్షణ సమయంలో నేర్పించే అంశాలను క్రమశిక్షణతో, అంకిత భావంతో నేర్చుకోవాలని హితబోధ చేశారు. శిక్షణ కేంద్రంలో తొమ్మిది నెలల కాలంలో నేర్చుకోబోయే అంశాలు శిక్షణ అనంతరం ఉద్యోగంలో చేరిన తర్వాత తమ విధ్యుక్త బాధ్యతల నిర్వహణలో ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. శిక్షణ కేంద్రంలో పరిచయం అయ్యే కొంతమంది కొత్త మిత్రులతో కలిసి శిక్షణ అనంతరం ఒకే చోట పని చేసే అవకాశం ఉందన్నారు. కాబట్టి శిక్షణ కేంద్రం అభ్యర్థులకు కొత్త మిత్రులను కూడా అందిస్తుందని పేర్కొన్నారు. శిక్షణ కాలంలో శ్రద్ధతో, అంకితభావంతో అంశాలను నేర్చుకోవాలని, క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పోలీసు శాఖలో చేరి ప్రజలకి సేవ చేయాలనే ఉన్నత లక్ష్యంతో ఎంతో మంది యువతీ యువకులు అహోరాత్రులు శ్రమించి, ఎంతో కఠిన శ్రమతో శారీరక దారుఢ్య పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి, కష్టపడి చదివి ఉద్యోగం సాధించడం ద్వారా తమ కలను సాకారం చేసుకున్నారని అన్నారు. అటువంటి ఉన్నత ఉద్యోగంలో అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. పోలీసు ఉద్యోగం ద్వారా సమాజంలో వివిధ వర్గాల ప్రజలకు సత్వర న్యాయం అందించే గొప్ప అవకాశం లభిస్తుందన్నారు. శిక్షణ కేంద్రంలో తమ ప్రతిభా పాటవాల ద్వారా, తమ యొక్క మంచి ప్రవర్తన మరియు క్రమశిక్షణ ద్వారా రాచకొండ పోలీస్ కమిషనరేట్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ అడిషనల్ డీసీపీ శ్యాంసుందర్, ఏసీపీలు నరేందర్ గౌడ్, ఇమ్మాన్యుయేల్, సీఏఓ పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శిక్షణ జీవితంలో గొప్ప అవకాశం

**రాచకొండ సీపీ తరుణ్ జోషి**



**మల్కాజిగిరి, ముద్ర :** పోలీస్ కానిస్టేబుల్ శిక్షణకు వెళ్లడం అనేది జీవితంలో గొప్ప అవకాశమని , క్రమశిక్షణ, అంకితభావం తో నేర్చుకోవాలని రాచకొండ సీపీ డాక్టర్ తరుణ్ జోషి అన్నారు.పోలీసు శిక్షణ అసలు ఉద్దేశం ఎంపికైన అభ్యర్థులకు క్రమశిక్షణ నేర్పి పోలీసు శాఖలో చేరిన తర్వాత సమర్థవంతంగా పని చేసేలా తీర్చిదిద్దడమేనని పేర్కొన్నారు. అంబర్ పేట హెడ్ క్వార్టర్స్ లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికై త్వరలో శిక్షణకు వెళ్లనున్న సెలెక్టెడ్ కానిస్టేబుల్ అభ్యర్థులకు కమీషనర్ దిశా నిర్దేశం చేశారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ శిక్షణలో భాగంగా వివిధ ప్రాంతాల శిక్షణా కేంద్రాలకు వెళ్ళే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ శిక్షణలో నేర్పించే అంశాలను క్రమ శిక్షణతో, అంకిత భావంతో నేర్చుకోవాలని సూచించారు. శిక్షణ కేంద్రంలో తొమ్మిది నెలల కాలంలో నేర్చుకోబోయే అంశాలు శిక్షణ అనంతరం ఉద్యోగంలో చేరిన తర్వాత ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. శిక్షణ కేంద్రంలో పరిచయం అయ్యే కొంతమంది కొత్త మిత్రులతో కలిసి శిక్షణ అనంతరం ఒకే చోట పని చేసే అవకాశం ఉందని, కాబట్టి శిక్షణ కేంద్రం అభ్యర్థులకు కొత్త మిత్రులను కూడా అందిస్తుందని పేర్కొన్నారు. పోలీసు శాఖలో చేరి ప్రజలకి సేవ చేయాలనే ఉన్నత లక్ష్యంతో ఎంతో మంది యువతీ యువకులు అహోరాత్రులు శ్రమించి, ఎంతో కఠిన శ్రమతో శారీరక దారుఢ్య పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి, కష్టపడి చదివి ఉద్యోగం సాధించడం ద్వారా తమ కలను సాకారం చేసుకున్నారని, అటువంటి ఉన్నత ఉద్యోగంలో అంకిత భావంతో పని చేయాలన్నారు. పోలీసు ఉద్యోగం ద్వారా సమాజంలో వివిధ వర్గాల ప్రజలకు సత్వర న్యాయం అందించే గొప్ప అవకాశం లభిస్తుందని, సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేసే అవకాశం వస్తుందని అన్నారు. శిక్షణ కేంద్రంలో తమ ప్రతిభా పాటవాల ద్వారా, మంచి ప్రవర్తన, క్రమశిక్షణ ద్వారా రాచకొండ పోలీస్ కమిషనరేట్ కు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ అడిషనల్ డీసీపీ శ్యాంసుందర్, ఏసీపీలు నరేందర్ గౌడ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శిక్షణకు వెళ్లే కానిస్టేబుళ్లు క్రమశిక్షణను అలవర్చుకోవాలి : సిపి తరుణ్ జోషి



అభ్యర్థులకు సూచనలు ఇస్తున్న రాచకొండ పోలీస్ కమీషనర్ తరుణ్‌జోషి

**నేరెడ్‌మెట్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** పోలీసు ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు శిక్షణ సమయంలో క్రమశిక్షణ నేర్చుకొని సమర్థవంతంగా పని చేసేలా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాచకొండ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి పేర్కొన్నారు. ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల కోసం అంబర్‌పేట హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని శిక్షణకు వెళ్ళే కానిస్టేబుళ్ళకు దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు శిక్షణకు వెళ్ళడం జీవితంలో ఒక చక్కని అవకాశమని, అభ్యర్థులు వివిధ ప్రదేశాలకు వెళ్ళడం జరుగుతుందన్నారు. 9 నెలల కాలంలో నేర్చుకోబోయే అంశాలు, శిక్షణ అనంతరం ఉద్యోగంలో చేరిన తరా ్వత తమ బాధ్యత నిర్వహణలో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. శిక్షణ కేంద్రంలో తమ ప్రతిభ, సత్ప్రవర్తన, క్రమశిక్షణ ద్వారా రాచకొండ పోలీస్ కమీషనరేట్‌కు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసిపి అడ్మిన్ ఇందిర, అదనపు డీసిపి శ్యాంసుందర్, ఏసిపిలు నరేందర్‌గౌడ్, ఇమ్మాన్యుయేల్, సీఏఓ పుష్పరాజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.